యిత్తు దించేవరకు అడ్డులేదు. సినీమా అభినయం పొయ్యిమీద నీళ్లుదించుతూ పెట్టాఉంటే ఎప్పటికీవేడెక్కునో గమనించండి. స్టేజిఅభినయానికి ఎత్తి దించటాలు లేవు. ఇందుచేత సినీమాఅభినయం . ఉండాలి. స్టేజిమీద అభినయించినంత ఎమోషన్‌గా ఫిల్ములో వీలుండదు, ఎందుచేతనంటే మాట మాటకీ ఆటంకాలు.

గ్రామఫోను నాటకం. ఇది ముప్పావుగంట, గంటలో పూర్తిఅవుతుంది. నటులు కనపడరు, వాళ్ళమాటలే వినబడతవి. నటులను చూడాలి అంటే పెట్టిమీదబొమ్మలు, పుస్తకంలోబొమ్మలు చూడాలి. సాధారణంగా ఎవ్వరూ గ్రామఫోను నాటకం నటులని చూడాలని కోరరు. ఎందుచేతనంటే అంతకంటే అందవికారులు ప్రపంచంలో ఉండరు. గ్రామఫోను నాటకానికి అభినయం అక్కర్లేదు. నిల్చోనో, కూర్చోనో, పడుకోనో పాడొచ్చు, మాట్లాడొచ్చు. మాట్లాడిన మాటల్ని మైక్రోఫోను ఆకర్షించును.

ఈనాటకాలు సాధారణంగా ఆరు రికార్డుల కన్న ఎక్కువ ఉండవు. రికార్డుకు మూడో నాలుగో యిమిటేషను పాటలు, కాస్త కాస్త వచనం. ఉండకూడని లక్షణాలు ఈనాటకాల్లోను, నటులకు ఉంటవి. కంపెనీ వాళ్ళడబ్బుకు ఆసించి కవిబ్రహ్మ బిరుదాంకితులు, నాటక చక్రవర్తి బిరుదాంకితులు, అవినీతికరంగా గ్రామఫోను నాటకాలు వ్రాస్తున్నారు. సత్యవంతునికి ప్లేట్లు సావిత్రికి గ్రామఫోన్లు చదివించుతారు, ఎలక్షన్లు. నాటకం కంట్రాక్టర్లు, కవులుతప్ప అంతా వస్తారు పౌరాణికం నాటకంలోకి. ప్రపంచజ్ఞానం కంచు కాగడాలతో వెతికినాఉండదా బిరుదాంకితులకు. ఇందులోకూడా తెలివితక్కువగా ఇమిటేషన్లు. ఆంధ్రనాట్యకళకు పట్టినగతి !

ఆంధ్రరాష్ట్రంగతే అట్లుంది. నల్గురు తప్పు చేస్తే మందలించి తాము ఆదర్శంగా ఉండవలసిన పెద్ద పెద్ద ఆంధ్రనాయకులు, సంపాదకులు, కళాకారులు తెలివితక్కువగా ప్రవర్తిస్తూఉంటే ఏమిటనాలి ? మీరు ఎల్లాంటి తప్పుచేసినా, ఇమిటేషను చేసినా ఎవరూ ఏమీ అనకూడదు అంటారు. ప్రజల ననుసరించి పెద్దల ననుసరించి మిగతా వారు నడుస్తుంటారు. ఇప్పటికే మూగువంతులు ఆంధ్రదేశం పరువుపోయింది. ఇంక కొంతకాలానికి వీరిని వేటితో సమానం అనటానికి వీలుండదేమోనని భయపడ్తున్నా. ముందుగా కళ్లు తెరుస్తే ఏమైనా లాభం.

శ్రీ రామారాయ్‌వర్మ.

## "దయ్యాలు"

ఒరే! అన్నయ్యా! నేను అల్లరచేసినప్పుడల్లా పెద్దదయ్యానికి అప్పచెప్పేస్తానని అంటూ ఉంటుంది అమ్మ. 'దయ్యము' అంటే యేమిటిరా? అని అడిగేడు శ్రీనివాసరావు శ్రీనివాసరావుకి 8 యేళ్లు ఉంటాయి.

వెంకటరావు:— తమ్ముడూ! దయ్యాలు, మూకానివిసుమా ! బలవంతంగా చచ్చిపోయిన వారు దయ్యాలవుతారు.

శ్రీని:—బలవంతంగా అంటే ?

వెంకటరా:—అంటే ! నూతులోపడిపోయి చచ్చిపోయిన వారు, ఉరిపోసుకున్న వారు, విషం తాగేసిన వారు దయ్యాలవుతారు.

శ్రీని:—అయితే ! దయ్యం మనలాగే వుంటుందా ?

వెంకట:—దయ్యం తనయిష్టం వచ్చిన రూపంలోకి మారుతుంది. కొన్ని దయ్యాలు మనుష్యులపై బడి పీడిస్తాయి. కొన్ని దయ్యాలు పెద్ద మంటలాగ వెలిగి చప్పుమని ఆరిపోతాయి వీటినే కొరివిదయ్యాలంటారు. కొన్ని దయ్యాలకి కాళ్ళు వెనక్కి వుంటాయి. గుడ్లగుబ్బలు, రెండు పెద్దకొమ్ములు, మనిషి కాళ్ళు ఏనుగుచెవులు పెద్దతోక యిలాంటి వికారరూపాలు కలిగి వుంటాయి దయ్యాలు.

శ్రీని:—అన్నయ్యా ! నువ్వు యెప్పుడైనా దయ్యాన్ని చూసేవా ?

వెం:—నేను దయ్యాన్ని చూడలేదుగాని ఒకనాడు సాయంకాలం రేగుచెట్టుకింద దొడ్లో కూర్చుంటే నామీద రేగుపళ్ళు విసిరిందిరా దయ్యం.

ఒకసారి నేను మైదానంమీద ఆడుకుంటున్నాను. పెద్దగాలి వేసింది. దుమ్ము, ఆకులు గిర్రుమని సుడిలాగ తిరుగుతున్నాయి. అప్పుడు మనఅప్పారావన్నాడూ. పట్టుమని కొమ్ముల తాడు తెంపి ఆసుడిమీదకి కొడ్తే నెత్తురువస్తుందన్నాడు. నేనాపని చేయడానికి సిద్ధంగా వున్నాను. కాని సుడి చల్లారిపోయింది.

ఒరే ! శ్రీని, వేంకటరావు, అన్నాలకురండి అని వాళ్ళమ్మ ' బంగారమ్మ ' కేక వేసింది.

రాత్రి 12 గంటలయింది. ఆకాశమంతా కారుమబ్బులతో కమ్ముకొని యున్నది. మెరుపులు మెరుస్తున్నాయి. గదిలో ఒక బెడ్ లైటు తప్ప మరెక్కడా దీపాలు లేవు. బెడ్ లైట్ బాగా తగ్గించబడి యున్నది. చిన్న వెలుతురు ఆగదులో నున్న సామానులపై ప్రసరిస్తోంది. అందరూ నిశ్శబ్దంగా నిద్రపోతున్నారు. శ్రీనివాసరావు లేచి, మంచంనడుమని కూర్చొని కళ్ళునులుముకుంటూ, అమ్మా ! అమ్మా ! మంచినీళ్ళు? అని వాళమ్మను పిల్చాడు. బంగారమ్మ పలుకలేదు. శ్రీనివాసరావు కచేరీ చావడీలోవున్న కిటికీవైపు చూచేడు. గుడ్లుముఖము, పెద్దకొమ్ములు అదీపవ్రకాంతిలో జిగజిగ మెరుస్తూయున్న దాని గుర్తు కల ఒకదయ్యం కిటికీలోంచి తొంగి చూస్తూయున్నట్టుగా చూచేడు శ్రీనివాసరావు.

అమ్మో ! అమ్మో !...దయ్యం ! దయ్యా! అని కేకలేసి క్రింద పరుపుమీద పడుకున్న వాళ్ళమ్మమీదకి మంచంమీదనుంచి ఒక్క గెంతు గెంతేడు.

బంగారమ్మ తుళ్ళిపడి లేచి, యేమిరా ! నాయనా ! యేం ? అలాగెంతేవు అని అడిగిందామె.

శ్రీనివాసరావు వాళ్ళమ్మను గట్టిగా కౌగలించుకొని అమ్మా ! చూడే ఆకిటికీలోనుంచి పెద్దకొమ్ములు దయ్యం తొంగిచూస్తోంది.

బంగారమ్మ లేచి బెడ్ లైట్ దగ్గరకు వెళ్ళి లైటు హెచ్చించి కిటికీలోంచి చావడిలోకిచూచి పకపకా నవ్వి ఆమె శ్రీనివాసాన్నెత్తుకొని కిటికీదగ్గరకు వెళ్ళి గోడనున్న దుప్పిబుఱ్ఱ చూపించింది శ్రీనివాసానికి.

దయ్యాలు.

శ్రీనివాసం నమ్మేడుగాని. నిద్రపట్టలేదు. ఏమిటో! ఆకాశంవైపు చూసి అమ్మా! అవియేమిటీ! ఆకాశముమీద తైతక్కలాడుతున్నాయి. కొరివిదయ్యాలని, అన్నయ్య చెప్పేడు అమ్మా!

బంగా:—అవి కొరివిదయ్యాలు కావు మెరుపులంటారు నాయనా! వాటిని.

రాత్రి 2 గం॥లయింది బంగారమ్మకు నిద్రపట్టేసింది. శ్రీనివాసానికిమట్టుకు నిద్రపట్టలేదు. ఇంతలో అవతల వసారాలో 'బరబర' మని చప్పుడు వినబడ్డాది శ్రీనివాసానికి.

అమ్మా! అమ్మా! అని పిలిచేడు. బంగారమ్మ లేచింది. అవతలవసారాలో 'బరబరా' చప్పుడవుతోంది చూడమ్మా అన్నాడు శ్రీనివాసం.

బంగారమ్మ కొంచంసేపూరుకొని ఆచప్పుడు విని దీపలాంతరు వెలిగించి వెంకటరావుని లేపింది.

వెంకటరావు లేచి లాంతరుపట్టుకొని గదితలుపుతీశాడు. బంగారమ్మ గుమ్మంలో నిలబడి చూసింది. ఒకయెండినఆకు నడుస్తూయున్నట్లు చూసిందామె. బంగారమ్మ నిర్ఘాంతపోయింది. ఆశ్చర్యంగా అలాచూస్తూ నిలబడిపోయింది.

ఆకుమట్టుకు అటూ, యిటూ నడుస్తోంది. వెంకట్రావు కొంతసేపాలోచించి ముందుకొచ్చి తనమొలతాడు పట్టుమని తెంపి యీయాకుమీద కొట్టాడు. ఆకు ప్రక్కకి యెగిరిపోయింది. ఆకుకిందయున్న ఉడిడీపురుగుని చూచి పకపకా నవ్వుతున్నది బంగారమ్మ.

శ్రీని:—అన్నయ్యా! నువ్వెప్పుడు అబద్దాలే చెప్తావు, దయ్యం లేదూ యేమీలేదు, నన్ను భయపెట్టడానికి నాతో యిలా కోతలు కోసావు. నాకుయింక దయ్యాలంటే భయములేదులే!

పూశిపెద్ది సూర్యనారాయణరావు.

---

# చక్కదనము చంపునా?

మానాన్న బహుశ్రావ్యముగా కంటికి కట్టినట్టు కనుపరుస్తూ మధురముగా కధలు చెప్పేవాడు. ప్రవరాఖ్యుని వరూధిని మోహించింది. ప్రవరాఖ్యుడు నిబ్బరంగా నిలబడ్డాడంటారు నిజమేనా నాన్నా అన్నా. ఒక్క వరూధినీయేమిటి? యిద్దరు వరూధినీలు పట్టుకబాధించారోకఅబ్బాయిని. ఆకధ చెబుతావినమన్నాడు మానాన్న. మాఅత్తవారియిల్లు విశాఖపట్టణంలో గడేవారికొట్లదగ్గర వుండేది. మామామగారి తండ్రి గొప్పవర్తకుడులే. నేను మెట్రిక్యులేషను పరీక్షకు విశాఖపట్టణం మాఅత్త వారియింటికి వెళ్లా. అప్పుడే కధవిన్నాను అని కధచెప్పడం ప్రారంభించాడు.

2 ఋతువులలో మేటియైన వసంతఋతువు వచ్చింది. వేసవికాలపు శలవులిచ్చారు బడిపిల్లలకు. శలవులలో స్నేహితులింటికో బంధువులింటికో వెళ్లుట చదువుకొనే పిల్లలికలవాటేగా. మన కధానాయకుడు స్నేహితుడింటికి బయలుదేరాడు. నారాయణసింగు గొప్పయింట పుట్టినవాడు. తల్లిదండ్రులకు కడసారికుమారుడు. మన కధానాయకుని ప్రియమిత్రుడు. సింగునకు చెల్లెలు కలదు పదునారేండ్ల బాలిక. చక్కదనమెల్ల రాసి జేసి సృజించెనాబ్రహ్మ యనునట్లు ఒప్పు

210